e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 09-9-2025 సంపుటి : 1 సంచిక :88 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## జపాన్ ప్రధాని పదవికి రాజీనామా చేయనున్న షిగేరు ఇషిబా

ఇటీవల ఎన్నికల్లో పార్లమెంటు ఎగువసభలో మెజారిటీ కోల్పోయిన అధికార పార్టీ

పార్టీలోని కొన్ని వర్గాల నుంచి తీవ్ర ఒత్తిడి

2024 అక్టోబరులో ప్రధానిగా బాధ్యతల స్వీకరణ



జపాన్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. దేశ ప్రధానమంత్రి షిగెరు ఇషిబా తన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు మిగతా 2లో

## ట్రంప్, జిన్‌పింగ్‌ల భేటీకి రంగం సిద్ధం?

అక్టోబర్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దక్షిణ కొరియా పర్యటన

ఏపీఈసీ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీకి అవకాశం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య మరో కీలక భేటీకి రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అక్టోబర్‌లో దక్షిణ కొరియాలో జరగనున్న మిగతా 2లో

## లిక్కర్ కేసు ఛార్జ్‌షీట్ అంతా తప్పుల తడక.



- చంద్రబాబుకు న్యాయస్థానాలంటే లెక్కలేదు: అంబటి
- చంద్రబాబుకు కోర్టులంటే లెక్కలేదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు.
- కోర్టు ఆర్డర్స్‌ను కూడా జైలు అధికారులు పట్టించుకోరా? అంటూ ప్రశ్నించారు.
- 1989 నుండి రాజకీయాల్లో ఉన్నానని.. ఇంత దారుణమైన ఘటన ఇప్పటివరకు చూడలేదన్నారు

విజయవాడ: చంద్రబాబుకు కోర్టులంటే లెక్కలేదని వైఎస్సార్‌సీపీ నేత, మిగతా 2లో

ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటూ ఆహ్వానం

పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతుల హామీ

లాజిస్టిక్స్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్

డీపీఆర్‌తో వస్తే చాలు.. మిగతా బాధ్యత ప్రభుత్వానిదేనని వెల్లడి

ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి మేటి జట్ల రాక

అక్టోబరు 9న భారత్, దక్షిణాఫ్రికా మధ్య తొలి మ్యాచ్

కర్ణాటక రాష్ట్రం మాండ్య జిల్లా నాగమంగల తాలూకాలోని ప్రముఖ సామాజిక- ఆధ్యాత్మిక కేంద్రం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు.

18 వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మఠం జ్ఞానానికి, భక్తికి, సేవకు చిహ్నం. ఈ సందర్భంగా క్షేత్రంలోని శ్రీ కాలభైరవేశ్వర స్వామివారిని దర్శించుకుని మంత్రి నారా లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మఠం 72వ పీఠాధిపతి జగద్గురు శ్రీ నిర్మలానందనాథ మహాస్వామిజీ ఆశీర్వాదం పొందారు.

అనంతరం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడికల్ కాలేజ్, హాస్పిటల్, యూనివర్సిటీ ను మంత్రి నారా లోకేష్ సందర్శించారు.

### కర్ణాటకలోని శ్రీ ఆదిచుంచనగిరి క్షేత్రాన్ని

## సందర్శించిన మంత్రి లోకేష్

కోయంబత్తూరులో పర్యటించిన మంత్రి నారా లోకేశ్

స్థానిక పారిశ్రామికవేత్తలతో ప్రత్యేక సమావేశం

2025 మహిళల క్రికెట్ ప్రపంచకప్‌కు వేదికగా విశాఖపట్నం

ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఐదు మ్యాచ్‌ల నిర్వహణ



కర్ణాటక రాష్ట్రం మాండ్య జిల్లా నాగమంగల తాలూకాలోని ప్రముఖ సామాజిక- ఆధ్యాత్మిక కేంద్రం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠాన్ని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. 18 వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఈ మఠం జ్ఞానానికి, భక్తికి, సేవకు చిహ్నం. ఈ సందర్భంగా క్షేత్రంలోని శ్రీ కాలభైరవేశ్వర స్వామివారిని దర్శించుకుని మంత్రి నారా లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ ఆదిచుంచనగిరి మహాసంస్థాన మఠం చేపడుతున్న వివిధ సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మఠం 72వ పీఠాధిపతి జగద్గురు శ్రీ నిర్మలానందనాథ మహాస్వామిజీ ఆశీర్వాదం పొందారు.మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలు, మెడి కల్ కాలేజ్, హాస్పిటల్, యూనివర్సిటీ ను మంత్రి నారా లోకేష్ సందర్శించారు. మిగతా 2లో

### "అమరావతి మునిగిపోయింది.." ఏసీరూముల్లో


## కూర్చుని చూస్తే ఏం తెలుస్తుంది?

ఏసీ గదుల్లో కూర్చొని అమరావతిపై కొందరి దుష్ప్రచారం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు.

ఆయన నేలపాడులో గెజిటెడ్ అధికారుల ఇళ్లను పరిశీలించారు.

అనంతరం భవన నిర్మాణాల పనుల పురోగతిపై సీఆర్డీఏ ఇంజినీర్లు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో భేటీ అయ్యారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఆయన నేలపాడులో గెజిటెడ్ అధికారుల ఇళ్లను పరిశీలించారు.అనంతరం భవన నిర్మాణాల పనుల పురోగతిపై సీఆర్డీఏ ఇంజినీర్లు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అమరావతిలో ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం అమరావతిలో గెజిటెడ్ అధికారులకు 14 టవర్స్ లో 1440 ఇళ్లను నిర్మిస్తున్నారు. టైప్ -1లో 384, టైప్ -2లో 336 ఇళ్లు, గ్రూప్ - డి అధికారుల కోసం 720 ఇళ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 31 లోగా అన్ని టవర్ల నిర్మాణాలను మిగతా 2లో

## బీఆర్ఎస్ నాయకులపైన అక్రమ కేసులు పెడితే సహించేది లేదు



- తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుంది
- బీఆర్ఎస్ నాయకులపైన పోలీసులు అక్రమ కేసులు పెడితే సహించేది లేదని మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.

బీఆర్ఎస్ నాయకులపైన పోలీసులు అక్రమ కేసులు పెడితే సహించేది లేదని మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. దూరజ్ పల్లి లో సూర్యాపేట కౌన్సిలర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాషా మిగతా 2లో

## 110 బీసీ గురుకులాల్లో పేఫోన్లు

### దమ్ముంటే అసెంబ్లీకి రా.. జగన్‌కు సవిత సవాల్

మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకులాల్లో బీసీ సంక్షేమశాఖ పే ఫోన్లు ఏర్పాటు చేస్తోంది.

రాష్ట్రవ్యాప్తంగా 110 గురుకులాల్లో 40వేల మంది విద్యార్థులు చదువుకుంటుండగా, ఒక్కో గురుకులంలో 6 చొప్పున వీటిని ఏర్పాటు చేయన్నారు.



మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకులాల్లో బీసీ సంక్షేమశాఖ పే ఫోన్లు ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 110 గురుకులాల్లో 40వేల మంది విద్యార్థులు చదువుకుంటుండగా, ఒక్కో గురుకులంలో 6 చొప్పున వీటిని ఏర్పాటు చేయన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలో రొద్దం మహాత్మా జ్యోతిబాపూలే స్కూల్‌లో మిగతా 2లో

## 'రైతుల ఆత్మహత్యలు.. మంత్రుల హేళన వ్యాఖ్యలేంటి?'

### రాష్ట్రంలో ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు

ఏపీలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆరోపించారు మాజీ మంత్రి మేరుగ నాగార్జున.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వ్యవసాయం పండగలా చేసాం.

కూటమి ప్రభుత్వంలో వ్యవసాయం తాకట్టు వ్యాపారంలా మారింది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



ప్రకాశం: ఏపీలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆరోపించారు మిగతా 2లో

## 'కామారెడ్డి సభ జనసంద్రం అవుతుంది.. అది కేంద్రం చూస్తుంది'



- ఈ నెల 15వ తేదీన కామారెడ్డిలో నిర్వహించనున్న బీసీ సభను విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు.
- రెండు లక్షల మందితో బీసీ సభను విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

కామారెడ్డి జిల్లా : ఈ నెల 15వ తేదీన కామారెడ్డిలో నిర్వహించనున్న బీసీ సభను విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. మిగతా 2లో

గజ్వేల్ ప్రెస్ క్లబ్ ప్రజలను చైతన్య పరచడంలో రాష్ట్ర స్థాయిలో ప్రజల క్లబ్ గా గుర్తింపు పొందిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.

ప్రజ్ఞాపూర్ లోని ఎస్ఎల్ఎన్ కన్వెన్షన్ హాల్ లో గజ్వేల్ ప్రెస్ క్లబ్ 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకలు నిర్వహించారు.

తెలంగాణ ఉద్యమంలో ప్రజలను, అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఉద్యమంలో కీలక పాత్ర పోషించే విధంగా కృషి చేయడంలో గజ్వేల్ జర్నలిస్టుల పాత్ర మరువలేనిది అని కొనియాడారు.

గ్రామీణ ప్రాంతాల్లో మద్యం ఏరులై పారుతున్న సమయంలో మద్యానికి బానిసై సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో గజ్వేల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మద్యం మహమ్మారిపై యుద్ధం చేసిందన్నారు.

ప్రజలను చైతన్య పరిచి సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా అపట్లో అవగాహన కల్పించినట్లు చెప్పారు.

### తెలంగాణ ఉద్యమంలో గజ్వేల్

## జర్నలిస్టుల పాత్ర కీలకం


మనం చేసిన మంచి పనులే జీవితంలో శాశ్వతం

150 ఎకరాలకు పైగా ఇంటిస్థలాలకోసం భూములు ఇచ్చాం

సోషల్ మీడియా ద్వారా జర్నలిస్టులకు కత్తిమీద సామే

గజ్వేల్ ప్రెస్ క్లబ్ ప్రజలను చైతన్య పరచడంలో రాష్ట్ర స్థాయిలో ప్రజల క్లబ్ గా గుర్తింపు పొందిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మిగతా 2లో

గ్రామీణ ప్రాంతాల్లో మద్యం ఏరులై పారుతున్న సమయంలో మద్యానికి బానిసై సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో గజ్వేల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మద్యం మహమ్మారిపై యుద్ధం చేసిందన్నారు. ప్రజలను చైతన్య పరిచి సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా అపట్లో అవగాహన కల్పించినట్లు చెప్పారు.



## తెలంగాణ హెూం మంత్రి గాఢ నిద్రలో ఉన్నారా..?



- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరోసారి నిప్పులు చెరిగారు.
- హైదరాబాద్‌లో డ్రగ్స్ ఫ్యాక్టరీని ముంబై పోలీసులు సీజ్ చేసిన ఘటనపై ఆర్ఎస్పీ స్పందించారు.

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మిగతా 2లో

## జపాన్ ప్రధాని పదవికి రాజీనామా చేయనున్న షిగేరు ఇషిబా

ప్రకటన చేశారు. ఆయన నేతృత్వంలోని అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ (ఎల్‌డీపీ)లో తీవ్రస్థాయిలో నెలకొన్న అంతర్గత విభేదాలు, పార్టీలోని కొన్ని వర్గాల నుంచి వస్తున్న ఒత్తిడి ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది.ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎగువసభ ఎన్నికల్లో అధికార ఎల్‌డీపీ మెజారిటీని కోల్పోయింది. ఈ ఓటమి తర్వాత పార్టీలో ఇషిబా నాయకత్వంపై అసంతృప్తి పెరిగింది. గతేడాది 2024 అక్టోబరులో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఇషిబా, ఏడాది పూర్తికాకముందే పదవి నుంచి వైదొలగనుండడం గమనార్హం.తన రాజీనామాపై ఇషిబా స్పందిస్తూ, "పార్టీని బలోపేతం చేయడానికి, దేశ రాజకీయాలను స్థిరపరచడానికి ఈ నిర్ణయం తీసుకున్నాను" అని వివరించారు. ఆయన రాజీనామా నిర్ణయంతో జపాన్‌లో రాజకీయ అనిశ్చితి నెలకొంది. అధికార ఎల్‌డీపీ తదుపరి నాయకుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించింది. ఈ పరిణామం జపాన్ ఆర్థిక, రక్షణ విధానాలతో పాటు ఆసియా రాజకీయాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలోనే కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన మరిన్ని వివరాలు వెలువడనున్నాయి.

## ట్రంప్, జిన్‌పింగ్‌ల భేటీకి రంగం సిద్ధం?

ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార (ఏపీఈసీ) సదస్సులో పాల్గొనేందుకు ట్రంప్, ఆయన ఉన్నతాధికారులు రహస్యంగా సన్నాహాలు చేస్తున్నారని అమెరికా అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనలో భాగంగా జిన్‌పింగ్‌తో ట్రంప్ సమావేశమయ్యే అవకాశాలున్నాయని సీఎన్ఎన్ కథనం పేర్కొంది.దక్షిణ కొరియాలోని గ్యాంగ్‌జూ నగరంలో అక్టోబర్ చివరి వారం నుంచి నవంబర్ మొదటి వారం మధ్య ఈ ఏపీఈసీ సదస్సు జరగనుంది. ఈ సదస్సు వేదికగా ఇరువురు నేతల మధ్య ద్వైపాక్షిక సమావేశంపై తీవ్రస్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, అయితే ప్రణాళికలు ఇంకా ఖరారు కాలేదని శనివారం ట్రంప్ పరిపాలన వర్గాలు తెలిపాయి. గత నెలలో జిన్‌పింగ్ ఫోన్‌లో ట్రంప్‌ను చైనా పర్యటనకు ఆహ్వానించగా, ట్రంప్ కూడా సానుకూలంగా స్పందించారు. అయితే పర్యటన తేదీలు ఖరారు కాలేదు.

## లిక్కర్ కేసు ఛార్జ్‌షీట్ అంతా తప్పుల తడక.

మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. కోర్టు ఆర్డర్స్‌ను కూడా జైలు అధికారులు పట్టించుకోరా? అంటూ ప్రశ్నించారు. 1989 నుండి రాజకీయాల్లో ఉన్నానని.. ఇంత దారుణమైన ఘటన ఇప్పటివరకు చూడలేదన్నారు."రిటైర్డ్ అధికారులు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, వికాట్ కంపెనీ డైరెక్టర్ బాలాజీ గోవిందప్పలకు బెయిల్ వచ్చింది. వారిని నిన్ననే విడుదల చేయాలి. ఉదయం 6.30 గంటలకు విడుదల చేస్తామని చెప్పారు. జైలర్ మచిలీపట్నం నుంచి బస్‌లో బయల్దేరి దిగకుండా ఉండాలని చంద్రబాబు, లోకేష్ చెప్పారు. జైలు నుంచి బయటకి రాకుండా లంచ్ మోషన్ వేయాలని ఆలస్యం చేశారు" అంటూ అంబటి దుయ్యబట్టారు"వంశీ కేసులో కూడా బెయిల్ వచ్చినా పట్టించుకోలేదు. లిక్కర్ కేసు ఛార్జ్‌షీట్ అంతా తప్పుల తడక. చంద్రబాబు చెప్పినట్టు సిట్ అధికారులు నడుస్తున్నారు. లేని స్కామ్‌ను సృష్టించి వైఎస్సార్‌సీపీని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబు కక్ష సాధింపు ధోరణిని ప్రజలు గమనిస్తున్నారు" అని అంబటి పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులపైన అక్రమ కేసులు పెడితే సహించేది లేదు

అక్రమ అరెస్టును ఖండిస్తూ మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మీడియా తో మాట్లాడారు.తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుందని, మంత్రులకు పాలన చేతకాక పోలీస్ లను ముందుపెడున్నారని ఆగ్రహించారు.ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగిస్తున్నారని తెలిపారు. యూరియా లైన్ వీడియో తీసి పెట్టినా కేసులు పెట్టడం దుర్మార్గం అని మండిపడ్డారు. అర్థం లేని కేసులో అర్ధరాత్రి అరెస్టులు అక్రమం అన్నారు.మాజీ కౌన్సిలర్ ను ఓ తాగుబోతు ఇచ్చిన పిర్యాదుతో పోలీసులు అరెస్ట్ చేయడం దుర్మార్గం అంటూ ఆగ్రహించారు. ప్రజల ఒత్తిడితోనే ఈరోజు పోలీసులు తలొగ్గి మాజీ కౌన్సిలర్ భాషను పోలీసులు విడిచిపెట్టడం జరిగిందని తెలిపారు.ఇక జగదీశ్ రెడ్డి వెంట మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, ఉప్పల ఆనంద్, గుర్రం సత్యనారాయణ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు.తెలంగాణలో పోలీస్ రాజ్యం నడుస్తుంది. మంత్రులకు పాలన చేతకాక పోలీసులను ముందుపెడున్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆరోపించారు. సూర్యాపేటలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడి అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు.ప్రజలనుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా పైన అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.యూరియా లైన్ వీడియో తీసి పెట్టినా.. కేసులు పెట్టడం దుర్మార్గం అన్నారు. అర్ధం లేని కేసులో అర్ధరాత్రి అరెస్టులు అక్రమం. ఓ తాగుబోతు ఇచ్చిన పిర్యాదుతో మాపార్టీ సీనియర్ నాయకున్ని అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజల ఒత్తిడితోనే ఈరోజు పోలీసులు తలొగ్గింద్రు. చట్టవిరుద్ధంగా పోలీసులు నడుచుకోవద్దని హితవు పలికారు. ఇలాంటి ఉద్యమాలు కేవలం కార్యకర్తలను విడిపించుకోవడం కోసమే కాదు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీల్లో మీరు చేస్తున్న మోసాలు ఒకటొకటిగా ఎండగడతామన్నారు. కేసులు మాకు కొత్త కావు..ప్రజా ఉద్యమాలు మొదలైతే.. పోలీసులు కూడా మిమ్మల్ని కాపాడలేరన్నారు. ప్రజల అండ ఉన్నంతవరకు ఇటువంటి కేసులు భయపెట్టలేవని పేర్కొన్నారు. సూర్యాపేట, నల్లగొండ ఎస్పీలకు మరోమారు చెబుతున్న.. లా అండ్ ఆర్డర్ అదుపుతప్పొద్దు. పోలీస్ అధికారులను చట్ట ప్రకారం పని చేసేటట్టు చూసుకోవాలన్నారు. ఒకపక్క గంజాయి మూకలతో సమాజం తప్పుదోవ పడుతుంది. ముందు వాటిపై దృష్టి పెట్టండి. ఈ అక్రమ కేసులపై పెట్టే శ్రద్ధ యూరియా ఇవ్వడంపై పెడితే బాగుంటుందన్నారు.

## 'కామారెడ్డి సభ జనసంద్రం అవుతుంది.. అది కేంద్రం చూస్తుంది'

రెండు లక్షల మందితో బీసీ సభను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభను కామారెడ్డిలో నిర్వహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. ఆ సభకు పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీతో పాటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక సీఎం సిద్ధరామయ్యలను టీపీసీసీ ఆహ్వానించనుంది. దీనిలో భాగంగా కామారెడ్డిలో ముఖ్య నాయకులతో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, శ్రీహరి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. దీనిలో భాగంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారమే కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిందన్నారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ' కామారెడ్డిలో భారీ వర్షం పడి చాలా నష్టం జరిగింది. దేశంలోని ఏ వర్గం వారు ఎంత ఉంటే అంత శాతం ఫలాలు పొందాలి. అదే నినాదంతో సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారు. అందుకే అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట అన్ని వర్గాల వారు మద్దతు తెలుపుతున్నారు. బండి సంజయ్, కిషన్‌రెడ్డిల భరతం పట్టడానికి కామారెడ్డిలో బీసీ సభను పెడుతున్నాం. బండి సంజయ్ లేచిన మొదలు ఆలయాలు చుట్టూ తిరుగుతూ ఓట్లు అడుక్కుంటున్నారు. బీజేపీ ఎన్ని ప్రయత్నాలు చేసినా బీసీ బిల్లును సాధించుకుంటాం. 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించుకుంటాం. బండి సంజయ్ ఒక దేశ్‌ముఖ్‌ల వ్యవహరిస్తున్నారు.

## తెలంగాణ హెూం మంత్రి గాఢ నిద్రలో ఉన్నారా..?

మరోసారి నిప్పులు చెరిగారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ ఫ్యాక్టరీని ముంబై పోలీసులు సీజ్ చేసిన ఘటనపై ఆర్ఎస్పీ స్పందించారు.తెలంగాణ సీఎం, హెూంమంత్రి గాఢ నిద్రలో ఉన్నారా? అవును ఆయన నిజంగానే గాఢ నిద్రలో ఉన్నారని ఆర్ఎస్పీ ధ్వజమెత్తారు. హైదరాబాద్ చర్లపల్లిలో మహారాష్ట్ర పోలీసులు నెలరోజులు నిఘా పెట్టి, రూ. 12 వేల కోట్ల విలువైన నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్న సీక్రెట్ ఫ్యాక్టరీ గుట్టురట్టు చేసేదాక, తెలంగాణ రాష్ట్ర హెూం మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ పోలీసులకు తెలవదంటే రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ఎంత అధ్వాన్నంగా తయారైందో ఊహించుకోవచ్చు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.

## నేడే ఉప రాష్ట్రపతి ఎన్నిక.. ఫలితం వెల్లడయ్యేది కూడా నేడే !

దేశ తదుపరి ఉపరాష్ట్రపతిని ఎన్నుకునేందుకు రంగం సిద్ధమైంది.నేడు పార్లమెంటు భవనంలో జరగనున్న ఈ ఎన్నికల పోలింగ్‌లో ఎన్‌డీఏ అభ్యర్థి, మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌కు, విపక్ష 'ఇండియా' కూటమి ఉమ్మడి అభ్యర్థి, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డికి మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఎన్నికల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి కాగా, అదే రోజు సాయంత్రం ఫలితం వెల్లడవుతుంది.గెలుపుపై ధీమాతో ఉన్నప్పటికీ, ఓట్లు చెల్లుబాటు కాకుండా పోతాయేమోనన్న ఆందోళన రెండు కూటముల్లోనూ కనిపిస్తోంది. 2022 ఎన్నికల్లో 15 ఓట్లు చెల్లకుండా పోవడంతో ఈసారి పార్టీలు మరింత జాగ్రత్త పడుతున్నాయి. ఇందులో భాగంగా బీజేపీ తమ ఎంపీల కోసం ఆది, సోమవారాల్లో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తుండగా, కాంగ్రెస్ పార్టీ ఈ మధ్యాహ్నం మాక్ పోలింగ్ ద్వారా తమ ఎంపీలకు ఓటింగ్ విధానంపై అవగాహన కల్పిస్తోంది. అనంతరం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విపక్ష ఎంపీలకు విందు ఇవ్వనున్నారు.సంఖ్యాబలం పరంగా చూస్తే ఎన్‌డీఏ కూటమి స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. ఉభయ సభల్లోని 781 మంది సభ్యుల్లో ఎన్‌డీఏకు 425 మంది బలం ఉండగా, 'ఇండియా' కూటమికి 311 మంది సభ్యులున్నారు. వైసీపీ ఎన్డీయే అభ్యర్థికే మద్దతు ప్రకటించడంతో ఆ కూటమి బలం మరింత పెరిగింది. బీజేడీ మద్దతు కోసం ప్రధాని మోదీ ఆ పార్టీ అధినేత నవీన్ పట్నాయక్‌తో స్వయంగా మాట్లాడారు. బీఆర్ఎస్ తమ నిర్ణయాన్ని ఇంకా ప్రకటించాల్సి ఉంది.సంఖ్యాబలం తమకు అనుకూలంగా లేకపోయినా, రహస్య బ్యాలెట్ ఓటింగ్ కావడంతో క్రాస్ ఓటింగ్ జరుగుతుందని విపక్షాలు ఆశలు పెట్టుకున్నాయి. మరోవైపు, తమిళనాడుకు చెందిన రాధాకృష్ణన్‌కు ఆ రాష్ట్ర ఎంపీల నుంచి మద్దతు లభిస్తుందని బీజేపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ క్రమంలో, తాను ఏ పార్టీకి చెందిన వాడిని కాదని, రాజకీయాలకు అతీతంగా తనను గెలిపించాలని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఎంపీలందరికీ లేఖ రాశారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జె.ఎల్.మురళీధర్

నగరంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జేఎల్ మురళి క్యాంప్ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు,తెలుగు మహిళల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనంతపురము నగరంలో ఈనెల 10వ తేదీన జరగబోయే సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు శ్రమించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు. మన ప్రియతమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టో ఏదైతే చెప్పాడో అవన్నీ ప్రజలందరికీ అందించడం జరిగిందని, ఈ కూటమి ప్రభుత్వం ఎంతోమంది మహిళలకు చేయూతనిచ్చిందని ఇది పేదలకు మంచి చేసే ప్రభుత్వమని ఆయన తెలిపారు. 15నెలల్లోనే ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్న ప్రభుత్వం ఇది. నిరుద్యోగ యువతకు మెగా డిఎస్సీ ద్వారా 16 వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేయడం ఒక నారా చంద్రబాబు నాయకత్వం తెలుగుదేశం పార్టీలోనే ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని, గత ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదని అనంతపురం జిల్లా వ్యాప్తంగా



పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఐఎంఎం భాష, జాకీర్, బీసీ నాయకులు తలారి నాగేంద్ర మధుసూదన్ గౌడ్ బోయ గంగాద్రి, శేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ ఎం సునీల్, ఆరో డివిజన్ ఇంచార్జ్ సుంకర రమేష్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ అనిల్ నాయుడు,మూడవ డివిజన్ ఇంచార్జ్ బండి వాణి ఏడవ డివిజన్ ఇన్చార్జ్ హేమంత్ స్టోర్ డీలర్లు ఖాజా,అరుణ, ఉషారాణి, తెలుగు మహిళలు ప్రమీలమ్మ ,సులోచనమ్మ ,నూర్జహాన్ ,శకుంతల, గంగాదేవి ,భారతీదేవి ,చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో గజ్వేల్ జర్నలిస్టుల పాత్ర కీలకం

ప్రజ్ఞాపూర్ లోని ఎస్ఎల్ఎన్ కన్వెన్షన్ హాల్ లో గజ్వేల్ ప్రెస్ క్లబ్ 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన హరీశ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ప్రజలను, అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఉద్యమంలో కీలక పాత్ర పోషించే విధంగా కృషి చేయడంలో గజ్వేల్ జర్నలిస్టుల పాత్ర మరువలేనిది అని కొనియాడారు. రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమంలో ధూంధాం పేరిట అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఏకతాటిపైకి తీసుకొచ్చి ప్రతి ఒక్కరిచే జై తెలంగాణ అనిపించేలా చేసిన ఘనత గజ్వేల్ జర్నలిస్టులది కీలక పాత్ర అని కొనియాడారు .గ్రామీణ ప్రాంతాల్లో మద్యం ఏరులై పారుతున్న సమయంలో మద్యానికి బానిసై సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో గజ్వేల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మద్యం మహమ్మారిపై యుద్ధం చేసిందన్నారు. ప్రజలను చైతన్య పరిచి సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా అపట్లో అవగాహన కల్పించినట్లు చెప్పారు. మెతుకు సీమలో రైతుల ఆత్మహత్యల నివారణ పై ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారని తెలిపారు. మనం చేసిన మంచి పనులే జీవితంలో శాశ్వతంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జర్నలిస్టుల కోసం డబుల్ బెడ్ రూం ఇండ్లతో పాటు, గ్రామీణ ప్రాంత విలేకరులకు బస్సు పాసులు అందించారని, జర్నలిస్ట్ ల కోసం వంద కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసినట్లు వివరించారు. రిటైర్డ్ జర్నలిస్టుల కోసం ఈహెచ్ఎస్ ఏర్పాటుకు అసెంబ్లీలో చర్చిస్తామని చెప్పారు.యూట్యూబ్, వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా జర్నలిస్టులకు కత్తిమీద సామే అన్నారు. ఇరవై ఐదు ఏండ్లుగా గ్రూప్ తగాదాలు లేని సంఘంగా గజ్వేల్ ప్రెస్ క్లబ్ ప్రత్యేక గుర్తింపు పొందిందని కొనియాడారు.ప్రజల భావాలను తెలిపేదే విలేకరులని, చట్టాన్ని, రాజ్యాంగాన్ని అమలు పరిచేది న్యాయవ్యవస్థ, పత్రిక వ్యవస్థ అని తెలంగాణ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ ప్రెస్ క్లబ్ రజతోత్సవ వేడుకలను ప్రజ్ఞాపూర్ లో ఎస్ఎల్ఎన్ కన్వెన్షన్ లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో గజ్వేల్ ప్రెస్ క్లబ్ కు ప్రత్యేక పేరు ప్రతిష్టలు ఉన్నాయని తెలిపారు. గజ్వేల్ జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలికితీసి చైతన్యానికి మేలితం చేశారని, ఎన్నో సామాజిక కార్యక్రమాలకు పురుడు పోశారని గుర్తు చేశారు. హైదరాబాద్ లో జర్నలిస్టుల పై అక్రమ కేసులు పెట్టి సెంట్రల్ జైలుకు పంపితే ఆ సమయంలో జర్నలిస్టుల పక్షాన బషీర్ బాగ్ లో విధులను బహిష్కరించడం జరిగిందన్నారు.ప్రభుత్వం, అధికారులు దిగివచ్చి సెంట్రల్ జైలు నుంచి జర్నలిస్టులను విడుదల చేశారని గుర్తు చేశారు. అలాగే మెదక్ లో జర్నలిస్ట్ యాదగిరి హత్య చేయగా ఆ కుటుంబానికి న్యాయం చేసే వరకు పోరాటం చేసి అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారని తెలిపారు. అలాగే బాధిత కుటుంబానికి పది లక్షల పరిహారం అందించడం వెనుక ఉమ్మడి మెదక్ జిల్లా జర్నలిస్టుల ఐక్యత ఘనత అన్నారు. జర్నలిస్టులు పావురాలాంటి వారని శాంతి, అభివృద్ధి కోరుకుంటారని తెలిపారు. హైదరాబాద్‌లో గతంలో పనిచేసిన మాజీ సీఎం హయాంలో జర్నలిస్టులకు 150 ఎకరాలకు పైగా ఇంటిస్థలాలకోసం భూములు ఇచ్చారని తెలిపారు. కాగా ప్రస్తుతం సమస్యగా మారిందని, సుప్రీంకోర్టు వెళ్లారని చెప్పారు. వ్యవస్థలన్నీ సవరించినప్పుడే న్యాయం జరుగుతుందని తెలిపారు.వారం రోజుల్లో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరగా సంబంధిత శాఖ అధికారులను పిలిపించి వారం రోజుల లోపు సమావేశం ఏర్పాటు చేసి జర్నలిస్టుల సమస్యలు వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సమావేశం పూర్తి కాగానే జీవో విడుదల చేసే విధంగా రూపకల్పన చేసుకొని రావాలని సీఎం అధికారులకు అదేశించారని ఆయన తెలిపారు.అనంతరం టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ప్రెస్ క్లబ్ లు ఉన్న గజ్వేల్ ప్రెస్ క్లబ్ కు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. నిన్ను పోరాటాలు, నిన్న ఉద్యమాలు చేసిన ఘన చరిత్ర పేర్కొన్నారు. నిరక్షరాస్యత నిర్మూలన, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పై దౌల్తాబాద్ వద్దేపల్లి జగదేవపూర్ లలో ఎన్నో పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. గజ్వేల్ ప్రెస్ క్లబ్ ను విచ్ఛిన్నం చేయదానికి కొన్ని శక్తులు కుట్ర పన్నుతున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బండారు శ్రీకాంత్ రావు, గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ లు గాడిపల్లి భాస్కర్, నేతి రాజమౌళి గుప్తా, సీపీఐ నాయకులు దయానంద్ రెడ్డి, ప్రెస్ క్లబ్ సభ్యులు సురేందర్, మధుసూదన్ రెడ్డి, విజయనంద్ రెడ్డి, ఎల్లారెడ్డి,జమీల్, కృపాకర్ రెడ్డి, దాసరి కృష్ణ, కిరణ్, యాదగిరి, నర్సింలు,ఎల్లం, బాల్ నర్సయ్య, లక్ష్మణ్ చారి, శ్రీనివాస్, బాలక్రిష్ణ రెడ్డి, పర్శరాం, శ్రీకాంత్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## 110 బీసీ గురుకులాల్లో పేఫోన్లు

టెలిఫోన్ బాక్సులను మంత్రి సవిత ప్రారంభించనున్నారు. ఉదయం తరగతుల ప్రారంభానికి ముందు ఒక గంట, సాయంత్రం మరో గంట ఫోన్ మాట్లాడటానికి విద్యార్థులకు అవకాశమిస్తారు. ఇందుకోసం వారికి ఏటీఎం కార్డుల తరహాలో స్మార్ట్‌కార్డులు అందజేస్తారు. విద్యార్థులే మినిమం రూ.10 చొప్పున రీచార్జ్ చేసుకోవాలి. అధికారంలో ఉన్న ఐదేళ్లు రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించి.. నేడు నీతులు చెబుతున్న జగన్ దమ్ముంటే ఈ నెల 18న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని మంత్రి సవిత సవాల్ విసిరారు. శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి టీడీపీ కార్యాలయంలో ఆదివారం సూపర్‌సిక్స్, సూపర్‌హిట్ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు యూరియాను పుష్కలంగా అందిస్తుంటే.. కొరత ఉందని వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే జగన్ అసెంబ్లీకి వచ్చి కనీసం సొంత నియోజకవర్గం పులివెందుల గురించైనా మాట్లాడాలన్నారు.పదేళ్లుగా ఈసీ ఓటు చోరులను కాపాడుతూ వస్తుందని ఆరోపించారు.కీలకమైన సమాచారాన్ని దాచి పెట్టిందని విమర్శించారు. 2023 కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటరు జాబితా నుండి ఓట్లను తొలగించడానికి చేసిన యత్నానికి సంబంధించిన కీలకమైన డేటాను ఇప్పటి వరకు కమిషన్ బయటపెట్టలేదన్నారు. 2023 ఎన్నికల ముందు అలంద్ నియోజకవర్గంలో ఓటర్లను తొలగించాలని చేసిన ప్రయత్నాలను తమ పార్టీ బయటపెట్టిందని పేర్కొన్నారు.అప్పట్లో దీనివల్ల వేల మంది ఓటర్లు ఓటు హక్కును కోల్పోయారన్నారు. దీనికి సంబంధించిన స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ కీలక విషయాలను దాచిపెట్టి ఓటు చోరీ వెనక ఉన్నవారిని ఈసీ సమర్థంగా రక్షించిందని చెప్పారు. ఓటు చోరీకి పాల్పడుతున్న వారిని కాపాడడమే లక్ష్యంగా ఈసీ పదేళ్లుగా పనిచేస్తుందని తెలిపారు. దానికోసం చట్టాలను మార్చడానికి కూడా వెనకాడట్లేదన్నారు.అప్పుడు కర్ణాటకలో చేసిన విధంగానే ప్రస్తుతం బిహార్‌లో కూడా ఓటు చోరికి పాల్పడదానికి కేంద్రం, ఈసీ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఈ కుట్రలో భాగంగా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని ఓట్ల చోరీ ద్వారా గెలిచేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. కర్ణాటకలోనే కాకుండా మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో కూడా ఎన్డీఏ ప్రభుత్వం ఓటు చోరీ చేసిందని అన్నారు. త్వరలోనే ఎన్డీఏ డబుల్ ఇంజిన్ సర్కార్ కూలిపోతుందని, ఓటు చోరీకి వ్యతిరేకంగా బిహార్ లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర దేశవ్యాప్తంగా ఉద్యమంగా మారుతుందని అన్నారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికల కమిషన్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లుగా ఈసీ ఓటు చోరులను కాపాడుతూ వస్తూ..కీలక సమాచారాన్ని దాచి పెట్టిందని విమర్శించారు. 2023లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటరు జాబితా నుంచి ఓట్లను తొలగించడానికి చేసిన యత్నానికి సంబంధించిన కీలకమైన డేటాను ఇప్పటికీ ఎన్నికల కమిషన్ బయటపెట్టలేదని అన్నారు.

## 'రైతుల ఆత్మహత్యలు.. మంత్రుల హేళన వ్యాఖ్యలేంటి?'

మాజీ మంత్రి మేరుగ నాగార్జున. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వ్యవసాయం పండగలా చేసాం. కానీ, కూటమి ప్రభుత్వంలో వ్యవసాయం తాకట్టు వ్యాపారంలా మారింది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ మంత్రి మేరుగ నాగార్జున తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'రాష్ట్రంలో యూరియా అడుగుతున్న రైతులపై మంత్రులు హేళనగా మాట్లాడుతుంటే.. ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయం మానుకోమంటున్నారు. 280 రూపాయల యూరియా బస్తా బ్లాక్ మార్కెట్‌లో 600 రూపాయలకు అమ్ముతున్నారు. ఏపీలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది.రైతు భరోసా 40వేల రూపాయలు ఇవ్వాల్సి ఉంటే ఐదు వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వ్యవసాయం పండగలా చేసాం.. చంద్రబాబు ప్రభుత్వంలో వ్యవసాయం తాకట్టు వ్యాపారంలా మారింది. రాష్ట్రంలో ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు.. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మీ ప్రజా వ్యతిరేక విధానాలపై వైఎస్సార్‌సీపీ పోరాడుతూనే ఉంటుంది. కూటమి ప్రభుత్వంలో అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు' అని హెచ్చరించారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. తాను, ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటికీ స్నేహితులుగానే ఉంటామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. అధ్యక్షుడు ట్రంప్ భావాలను తాను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని, ఆయనకు పూర్తిగా మద్దతు ఇస్తున్నానని అన్నారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ప్రధాని మోదీ 'మా బంధం గురించి అధ్యక్షుడు ట్రంప్ వ్యక్తపరిచిన భావాలను, ఆయన సానుకూల అభిప్రాయాలను నేను అభినందిస్తున్నాను. భారత్- అమెరికాలు సానుకూల, దార్శనిక, సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి' అని అన్నారు. సుంకాల విషయంలో భారత్-అమెరికా సంబంధాలు దెబ్బతిన్న ప్రస్తుత తరుణంలో ప్రధాని మోదీ అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలకు ఈ విధంగా స్పందించడం ఆసక్తకరంగా మారింది.దీనికిముందు ట్రంప్ భారత్-అమెరికా సంబంధాలను చాలా ప్రత్యేకమైనవని అనడమే కాకుండా, తాను, ప్రధాని మోదీ ఎప్పటికీ స్నేహితులుగానే ఉంటామన్నారు. అయితే భారత్ రష్యన్ చమురు దిగుమతులను ప్రస్తావిస్తూ, ప్రధాని మోదీ ప్రస్తుతం చేస్తున్న దానిపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారు. భారతదేశంతో వాణిజ్య చర్చలు చక్కగా జరుగుతున్నాయని కూడా అమెరికా అధ్యక్షుడు అన్నారు. కాగా భారత్ ఎగుమతులపై అమెరికా సుంకాలు ఇప్పుడు 50 శాతానికి మించి ఉన్నాయి. భారతదేశం ఈ చర్యను ఖండించింది. దీనిని అన్యాయం, అసమంజసమైనదని పేర్కొంది.ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు కట్టుబడి ఉన్నట్టు భారత్, ఫ్రాన్స్ పునరుద్ఘాటించాయి. ప్రధాని నరేంద్ర మోదీతో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ శనివారం ఫోన్‌లో సంభాషించారు. యుద్ధానికి తెర దించే మార్గాలపై ఇరు నేతలు లోతుగా చర్చలు జరిపారు. అనంతరం ఇరు దేశాలు ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. మాక్రాన్‌తో చర్చలు ఫలప్రదంగా సాగినట్టు మోదీ తెలిపారు. పలు రంగాల్లో ద్వైపాక్షిక సహకారం తదితరాలను సమీక్షించినట్టు వివరించారు. ఉక్రెయిన్ సంక్షోభానికి శాంతియుత పరిష్కారం కనిపెట్టాలన్న వైఖరికే భారత్ తొలినుంచీ గట్టి మద్దతుదారుగా ఉందని పునరుద్ఘాటించారు. ప్రపంచ శాంతి, సుస్థిరతలను పెంపొందించడంలో ఇరు దేశాలు ఇకపై కూడా కీలకపాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు.

## "అమరావతి మునిగిపోయింది.." ఏసీరూముల్లో కూర్చుని చూస్తే ఏం తెలుస్తుంది?

పూర్తి చేస్తామని, అమరావతిలో రోడ్లు, డ్రెయిన్ల పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఐఏఎస్ అధికారుల టవర్ల నిర్మాణం కూడా దాదాపుగా పూర్తైందన్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు అమరావతి మునిగిపోయిందని, అక్కడ ఇళ్ల నిర్మాణ పనులు జరగడం లేదని కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఏసీ రూముల్లో కూర్చుని చూసే వారికి నిర్మాణాల గురించి తెలియని, బయటకు వచ్చి చూస్తే నిజనిజాలేంటో తెలుస్తాయన్నారు. ఎంతమంది నిర్మాణాల్లో పనిచేస్తున్నారో, ఎన్ని కంపెనీలు రన్ అవుతున్నాయో కళ్లు తెరచి చూడాలని సూచించారు. అమరావతి గురించి అబద్ధాలు మాట్లాడితే ప్రజలే ఛీ కొడతారన్నారు.ఇక రాజధాని నిర్మాణానికి కావలసిన మిగతా భూమిని భూసేకరణ ద్వారా తీసుకునేందుకు సీఆర్డీఏ ఆమోదం తెలిపిందని మంత్రి పేర్కొన్నారు. భూ సేకరణ కంటే భూసమీకరణ వల్లే రైతులకు ఎక్కువ లాభమని తెలిపారు.కొందరు ఏసీ గదుల్లో విమర్శించారు. రాజధాని పరిధిలోని నేలపాడులో గెజిటెడ్ అధికారుల ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు.పనుల పురోగతిపై సీఆర్‌డీఏ ఇంజినీర్లు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఇళ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయాలని సూచించారు.''అమరావతి మునిగిపోయిందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. అబద్ధాలు మాట్లాడితే ప్రజలే ఛీకొడతారు. రాజధాని నిర్మాణానికి మిగతా భూమిని భూసేకరణ ద్వారా తీసుకునేందుకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. భూసేకరణ కంటే భూసమీకరణ వల్ల రైతులకు ఎక్కువ లాభం. గెజిటెడ్ అధికారులకు 14 టవర్స్‌లో 1,440 ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. టైప్-1లో 384 ఇళ్లు, టైప్-2లో 336 ఇళ్లు నిర్మిస్తున్నాం. గ్రూప్-డి అధికారుల కోసం 720 ఇళ్లు నిర్మిస్తున్నాం. డిసెంబర్ 31 లోగా అన్ని టవర్లు పూర్తి చేస్తాం. అమరావతిలో రోడ్లు, డ్రెయిన్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. ఫిబ్రవరి నాటికి నిర్మాణం పూర్తి చేసి అధికారులకు అప్పగిస్తాం. ఐఏఎస్ అధికారుల టవర్ల నిర్మాణం దాదాపు పూర్తయింది. ట్రంక్ రోడ్డు, లేఅవుట్ రోడ్లు, ఐకానిక్ టవర్ల పనులు జరుగుతున్నాయి'' అని నారాయణ వివరించారు.అమరావతి మునిగిపోయిందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , అతని అనుచరులు దుష్ప్రచారం చేస్తున్నారని ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ప్రజలే ఛీకొడతారని హెచ్చరించారు. అమరావతి గురించి ఏసీ రూముల్లో కూర్చుని కొంతమంది ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. అమరావతిలో మిగిలిన కొద్ది భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు అధారిటీ ఆమోదించిందని చెప్పుకొచ్చారు మంత్రి నారాయణ.అమరావతిలో మంత్రి నారాయణ పర్యటించారు. నేలపాడులో నిర్మాణంలో ఉన్న గెజిటెడ్ అధికారుల టైప్ -1,టైప్ 2 ఇళ్లను పరిశీలించారు. పనుల పురోగతిపై సీఆర్డీయే ఇంజినీర్లు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పన వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. భూ సమీకరణతో రైతులకు ఎక్కువ లాభమని ఉద్ఘాటించారు. అమరావతిలో గెజిటెడ్, గ్రూప్-డీ అధికారుల కోసం మొత్తం 14 టవర్స్‌లో 1440 ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు మంత్రి నారాయణ.టైప్ -1లో 384 ఇళ్లు, టైప్ - 2లో 336 ఇళ్లు, గ్రూప్ -డీ అధికారుల కోసం 720 ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. డిసెంబర్ 31వ తేదీలోగా అన్ని టవర్లను పూర్తి చేస్తామని ప్రకటించారు. రోడ్లు, డ్రెయిన్ల పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఫిబ్రవరి ఒకటో తేదీకి నిర్మాణాలను పూర్తి చేసి అధికారులకు అప్పగిస్తామని తెలిపారు.

# కోలా ఆనంద్‌కు లక్కమనేని మిత్రబృందం సత్కారం




**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన కోలా ఆనంద్ ను లక్కమనేని మిత్రబృందం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా మిత్రబృందం నాయకులు మాట్లాడుతూ, కోలా ఆనంద్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ, ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా నిలుస్తారని ప్రశంసించారు. రాష్ట్రస్థాయిలో ఇంత కీలక పదవికి నియామకం జరగడం ఆయన సామాజిక సేవా పట్ల ఉన్న కట్టుబాటుకు నిదర్శనమని అభిప్రాయపడ్డారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ, పార్టీ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజల సమస్యలను రాష్ట్రస్థాయిలో బలంగా వినిపిస్తానని తెలిపారు. ప్రత్యేకంగా యువత, రైతులు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం సభ్యులు, స్థానిక బిజెపి కార్యకర్తలు పాల్గొని కోలా ఆనంద్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు.

# కాలువలో పూడిక, చెట్లను తొలగించండి

**తొట్టంబేడు, గాయత్రి వార్తలు:** తొట్టంబేడు మండలం లోని ఈదులగుంట ఎల్.ఐ.సి. కాలనీ గుండా వెళ్తున్న ఈదుల గుంట కాలువలోని పూడిక చెట్లను తీసి కాలువను శుభ్రపరచాలని సోమవారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ కరీముల్లా తొట్టంబేడు తహసిల్దార్ భారతికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలములో ఈదులగుంట చెరువు నిండి కాలువ నుంచి ఎల్ఐసి కాలనీ పైగా నీరు ప్రవహిస్తాయని తాసిల్దార్ కి వివరించారు. కాబట్టి రెవెన్యూ వారు వర్షాలు మొదలవ్వకముందే కాలువను శుభ్రపరిచి చెత్తాచెదారాలను తొలగించి కాలువ నీటితో ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి మాట్లాడుతూ కాలువ కొన్నిచోట్ల ఆక్రమణకు గురైందని అటువంటి ఆక్రమణలను తొలగించాలని అదేవిధంగా కాలువలో చెట్లు చెత్తాచెదారాలు ఉండడం వలన క్రిమి కీటకాలు అధికంగా చేరే అవకాశం ఉందని దోమలుకూడ అధిక సంఖ్యలో ఉత్పత్తి అయ్యే ఎక్కువ అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజాముద్దీన్, ఈదులగంట పఠాన్ కరీముల్లా, పాలూరి వెంకట ముని, షేక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.




# యూరియా కొరతలు నివారించాలని సిపిఐ ధర్నా

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:** రైతులకు సమయానికి ఎరువులు అందక పంటల సాగులో ఇబ్బందులు తలెత్తుతున్నాయని సిపిఐ పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, శ్రీకాళహస్తి రూరల్ మండల కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుతం రైతులకు అత్యవసరంగా కావలసిన యూరియా ఎరువులు సరఫరాలో తీవ్రమైన కొరతలు ఉన్నాయని, ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని రైతుల కష్టాలను తీరుస్తూ ఎరువులను సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. పంటకాలంలో ఎరువుల కొరత ఉంటే రైతులు నష్టపోవడమే కాకుండా ఉత్పత్తి తగ్గిపోతుందని, దాని ప్రభావం నేరుగా మార్కెట్ ధరలపై పడుతుందని హెచ్చరించారు. ధర్నాలో సిపిఐ మండల కార్యదర్శులు, రైతు సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని నినాదాలు చేశారు. రైతు సమస్యల పట్ల ప్రభుత్వం సీరియస్‌గా స్పందించి తక్షణమే ఎరువుల సరఫరా సజావుగా జరిగేలా చూడాలని వారు డిమాండ్ చేశారు.




# ఏపిలో పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారుల బదిలీలు

-టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్.
-ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కృష్ణబాబు.
-మెడికల్ అండ్ హెల్త్ ప్రిన్సిపాల్ సెక్రటరీగా సౌరభ్ గౌర్.
-సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శిగా శ్యామలారావు.
-ఎక్సైజ్, మైనింగ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ముకేష్ కుమార్ మీనా.
-అటవీ, పర్యావరణ శాఖ కార్యదర్శిగా కాంతిలాల్ దండే.
-గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనంతరామ్.
-మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్.
-ఎండోమెంట్స్ కార్యదర్శిగా హరిజవహర్ లాల్ (రిటైర్డ్)
-లేబర్, ఇన్సూరెన్స్ మెడికల్ కార్యదర్శిగా ఏం.వి.శేషగిరిబాబు.
-ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ (ఢిల్లీ)గా ప్రవీణ్‌కుమార్ బదిలీ.


ABSTRACT

I.A.S. – Transfers & Postings of certain IAS Officers – Orders – Notified.

GENERAL ADMINISTRATION (SC. A) DEPARTMENT

G.O.Rt.No.1643 Dated:08.09.2025.

ORDER:

The following transfers and postings of certain IAS Officers are ordered with immediate effect:

1) Sri G. Anantha Ramu, IAS (1990), Special Chief Secretary to Government, E.F.S.&T Department is transferred and posted as Special Chief Secretary to Governor vice Dr. M. Hari Jawaharlal, IAS (Retd.), E.O. Secretary to Governor transferred.

2) The services of Sri Anil Kumar Singhal, IAS (1993), who is waiting for posting, are placed at the disposal of the Revenue (Endowments) Department for posting him as Executive Officer, Tirumala Tirupati Devasthanams vice Sri J. Syamala Rao, IAS (1997) transferred.

3) Sri M.T. Krishna Babu, IAS (1993), Special Chief Secretary to Government, Health, Medical & Family Welfare Department is transferred and posted as Special Chief Secretary to Government, Transport, Roads & Buildings Department vice Sri Kantilal Dande, IAS (1999) transferred.

The Member of Service is also placed in Full Additional Charge of the post of Special Chief Secretary to Government, Infrastructure & Investments Department duly relieving Dr. N. Yuvaraj, IAS (2005) from FAC.

4) The services of Sri J. Syamala Rao, IAS (1997), Executive Officer, Tirumala Tirupati Devasthanams are withdrawn from the Revenue (Endowments) Department and he is posted as Principal Secretary to Government (Political), General Administration Department vice Sri Mukesh Kumar Meena, IAS (1998) transferred.

5) Sri Mukesh Kumar Meena, IAS (1998), Principal Secretary to Government (Political), General Administration Department is transferred and posted as Principal Secretary to Government, Revenue (Excise) Department.

The Member of Service is also placed in Full Additional Charge of the post of Principal Secretary to Government, Industries & Commerce (Mines) Department vice Sri Pravin Kumar, IAS (2006) transferred

6) Sri Kantilal Dande, IAS (1999), Principal Secretary to Government, Transport, Roads & Buildings Department is transferred and posted as Principal Secretary to Government, E.F.S.& T. Department vice Sri G. Anantha Ramu, IAS (1990) transferred.

# ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఈసీ కసరత్తు

**- 2026 జనవరిలో ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలు**




జనవరిలోనే ఎన్నికల నోటిఫికేషన్, ఫలితాలు – ఏపీ ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని 2025 అక్టోబర్ 15లోగా వార్డుల పునర్విభజన.. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఈసీ ఆదేశం నవంబర్ 15లోగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలి నవంబర్ 30లోగా పోలింగ్ కేంద్రాల ఖరారు ఈవీఎంలు సిద్ధం చేయాలని ఈసీ ఆదేశం డిసెంబర్ 15లోగా రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశంది

# కుక్కునూరు మండలానికి 77 టన్నుల యూరియా కేటాయింపు:

కుక్కునూరు మండల వ్యవసాయాధికారి ఆఫీసు నకు ఈరోజు 13 టన్నుల యూరియా, శ్రీధర వేలేరు నకు 12 టన్నుల యూరియా మార్క్ ఫెడ్ ద్వారా కేటాయించి, ఈరోజు సాయంత్రం 6 గంటలకు అన్ లోడ్ అవుతుంది అని తెలియచేయడం జరుగుతుంది.

అదే విధంగా కుక్కునూరు లో ఉన్న మన గ్రోమోర్ సెంటర్ కు 52 టన్నుల యూరియా కేటాయించి రేపు ఉదయం రెండు లారీ ల నుండి అన్ లోడ్ చేయడం జరుగుతుంది అని తెలియచేయడం జరుగుతుంది.

ఈ మూడు లారీ లు కలిపి 77 టన్నుల యూరియా రానున్న వారం రోజులకీ మండల రైతాంగానికి సరిపడుతుంది అనియు, రాబోయే రోజుల్లో సరిపడినంత యూరియా రాబోతుంది అని తెలియచేయడం జరుగుతుంది.

వచ్చే వారానికి ఇంకొక 75 టన్నుల యూరియా అవసరం ఉంది అని పై అధికారులకు తెలియచేసాము. గ్రోమోర్ లో రైతుల అభీష్టం మేరకే, రైతులకు అవసరమైన కాంప్లెక్స్ ఎరువులు అమ్మాలని సేల్స్ మేనేజర్ ను ఆదేశించడం జరిగింది.

మండల వ్యవసాయాధికారి కుక్కునూరు 8331056715

# వేలేరుపాడు మండలానికి 25.2 టన్నుల యూరియా కేటాయింపు:

వేలేరుపాడు మండల రైతు సేవ కేంద్రం మేడిపల్లి నకు ఈరోజు 12.6టన్నుల యూరియా, రామవరం రైతు సేవ కేంద్రం నకు 12.6 టన్నుల యూరియా మార్క్ ఫెడ్ ద్వారా కేటాయించి, ఈరోజు సాయంత్రం 6 గంటలకు అన్ లోడ్ అవుతుంది అని తెలియచేయడం జరుగుతుంది. రేపు ఉదయం సరఫరా చేయడం జరుగుతుంది.

25.2 టన్నుల యూరియా రానున్న ఈ వారం రోజులకు మండల రైతాంగానికి సరిపడుతుంది అనియు, రాబోయే రోజుల్లో సరిపడినంత యూరియా రాబోతుంది అని తెలియచేయడం జరుగుతుంది.

వచ్చే వారానికి ఇంకొక 25 టన్నుల యూరియా అవసరం ఉంది అని పై అధికారులకు తెలియచేసాము. భవిష్యత్తులో యూరియా దొరకదు అని రేపే యూరియా తీసుకువెళ్లకుండా, ప్రస్తుతం అవసరం అయిన రైతులకు సహకరించగలరని కోరుచున్నాము. జామాయిల్ రైతులు ప్రస్తుతం యూరియా వేసే దఫాను వాయిదా వేసుకొని ప్రత్తి, వరి రైతులకు సహకరించాలని కోరుచున్నాము. రానున్న రోజుల్లో యూరియా దొరకదు అనే అపోహ పెట్టుకోవద్దని రైతులకు విజ్ఞప్తి. వేలేరుపాడు మండలానికి సరిపడా యూరియా అందిస్తాము అని తెలియ చేస్తున్నాము.మండల వ్యవసాయాధికారి వేలేరుపాడు మండల 8331056716

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు** శ్రీకాళహస్తి మండలం భీమవరం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు సాంబశివయ్య మునెమ్మ దంపతుల కుమారుడు తేజ వివాహం ఇటీవల శ్రీకాళహస్తిలో జరిగింది. స్థానికంగా లేకపోవడంతో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి సోమవారం భీమవరం గ్రామానికి వెళ్లి నూతన వధూవరులు తేజ%-%మౌనికలను ఆశీర్వదించి బహుమతి అందజేశారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై తేనేటి విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వయ్యాల మనోహర్ రెడ్డి, రంగినేని చెంచయ్య నాయుడు, చెలికం నాగరాజు రెడ్డి, వెంపల్ల సురేంద్ర యాదవ్, దాసరి మనోహర్, కొండయ్య, సట్టు నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి తుమ్మలను కలసిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లిలొ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని గండుగలపల్లి మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మిరియాలగూడెం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,తన నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించటం జరిగింది.

# నాయుడు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి తుమ్మల



మదర్ తెరిసా విద్యాసంస్థల అధినేత నియోజకవర్గ కమ్మ సంఘం నాయకులు నాయుడు వెంకటేశ్వరావు,తండ్రి నిన్న స్వర్గస్తులైనారు.విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,సోమవారం ఉదయం నాయుడు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి,స్వర్గీయ నాయుడు సత్యనారాయణ, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మలతో పాటు మిరియాలగూడెం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు,చల్లగుండ్ల కృష్ణయ్య,విద్యా సంస్థల అధినేత చలసాని సాంబశివరావు,పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# రాజకీయపక్షాలతో సమావేశమైన ఎంపీడీవో రవీందర్ రెడ్డి



| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 | AKINEPALLI | Allipalli | 278 | 276 | 0 | 554 |
| | | Marappagudem | 516 | 576 | 0 | 1092 |
| 2 | ANKAMPALEM | Ankampalem | 558 | 621 | 0 | 1179 |
| | | Arlapenta | 275 | 312 | 0 | 587 |
| | | Pusukunta | 141 | 133 | 0 | 274 |
| 3 | JAGGARAM | Jaggaram | 713 | 821 | 0 | 1534 |
| | | Balarajugudem | 258 | 288 | 0 | 546 |
| 4 | DAMMAPETA-I | Dammapeta | 1554 | 1748 | 0 | 3302 |
| 5 | DAMMAPETA-II | Dammapeta | 1768 | 2005 | 0 | 3773 |
| 6 | GANDUGULAPALLI | Gandugulapally | 851 | 949 | 0 | 1800 |
| 7 | THOTTIPAMPU | Thottipumpu | 516 | 584 | 0 | 1100 |
| | | Ganeshpadu | 416 | 404 | 0 | 820 |
| | | Gunnepalli | 306 | 327 | 0 | 633 |
| 8 | LINGALAPALLI | Jamedar Banjar | 475 | 565 | 0 | 1040 |
| | | Kommugudem | 234 | 260 | 0 | 494 |
| | | Lingalapally | 546 | 645 | 0 | 1191 |
| 9 | MALKARAM | Malkaram | 754 | 804 | 0 | 1558 |
| | | Rachurupalli Hqrs.Lachapuram | 975 | 1034 | 0 | 2009 |
| 10 | MANDALAPALLI | Mandalapally | 1613 | 1707 | 0 | 3320 |
| 11 | MODDULAGUDEM | Moddulagudem | 858 | 876 | 0 | 1734 |
| | | Thati Subbanna Gudem | 228 | 244 | 0 | 472 |
| 12 | MONDIVARRE | Mondivarre | 425 | 499 | 0 | 924 |
| | | Srirama Puram | 436 | 488 | 0 | 924 |
| 13 | MUSTIBANDA | Mustibanda | 1173 | 1206 | 0 | 2379 |
| | | Vadlagudem | 387 | 400 | 0 | 787 |
| 14 | NACHARAM | Nacharam | 879 | 941 | 0 | 1820 |
| | | Seetha Rama Puram | 230 | 252 | 0 | 482 |
| 15 | MAGUPALLI | Nagupally | 1234 | 1391 | 0 | 2625 |
| 16 | PATWARIGUDEM | Parkalagandi | 692 | 777 | 0 | 1469 |



దమ్మపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు మండల పరిషత్ అధికారి రవీందర్ రెడ్డి,అధ్యక్షతన వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించినారు. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ దమ్మపేట, మండలంలో 17 ఎంపీటీసీలకు సంబంధించి ఓటర్ లిస్ట్ తుది జాబితా ప్రకటనపై, పోలింగ్ బూత్,ల ఏర్పాటుపై మండలంలో ఉన్న రాజకీయ పార్టీల నాయకులకు వివరించడం జరిగినది.ఈ సమావేశంలో కాంగ్రెస్, తెలుగుదేశం,సిపిఎం,బిజెపి, జనసేన,సిపిఐ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో అక్రమంగా ఇసుక రవాణా..టిప్పర్ లారీ స్వాధీనం

దమ్మపేట పోలీసు స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుండగా పోలీసులు పట్టుకుని లారీని స్వాధీనం చేసుకున్నారు.వివరాల్లోకి వెళ్తే, సోమవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో గాంధీనగర్ గ్రామ శివారులో పహారా నిర్వహిస్తున్న అదనపు సబ్ ఇన్‌స్పెక్టర్ డి.బాలస్వామినాధం సిబ్బందితో కలిసి అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక టిప్పర్ లారీని ఆపి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీసులు 20 టన్నుల ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. లారీ (నంబర్ **AP39WF**7999) యజమాని కరిబెడి గణిరాజు (32, వ్యాపారి), డ్రైవర్ శీర్ల అమీ రాజు (23)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వీరు ఆంధ్రప్రదేశ్‌లోని తాళ్లపూడి మండలం, విజేశ్వరపురం గ్రామానికి చెందినవారని తెలిసింది.తెలంగాణ ప్రభుత్వ అనుమతి లేకుండా గజ్జవరం ఇసుక ర్యాంపు (ఏపి) నుండి ఇసుకను రవాణా చేస్తూ పట్టుబడ్డారని పోలీసులు తెలిపారు.సుమారు 20 టన్నుల ఇసుక, రూ.20 వేల విలువైన లారీతో సహా స్వాధీనం చేసుకుని, పంచనామా నమోదు చేసి, కేసు నమోదు చేసినట్టు దమ్మపేట పోలీసులు వెల్లడించారు.

## ఓజి కోసం 117 మంది మ్యూజిషన్స్ కసరత్తు

# సంగీత దర్శకుడు తమన్ వెల్లడి







పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఓజీ. సుజిత్ డైరెక్షన్‌లో పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓజీతో బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్ డెబ్యూ ఇస్తున్నాడు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. కాగా థమన్ అదిరిపోయే అప్‌డేట్ అందించి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. థమన్‌తోపాటు- 117 మంది మ్యుజిషియన్స్ ఓజీ కోసం లండన్‌లోని అబ్బే రోడ్ స్టూడియోలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ రికార్డింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని స్టూడియో ఫొటోను షేర్ చేస్తూ అందరితో పంచుకున్నాడు థమన్. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జెట్ స్పీడ్‌లో కొనసాగుతున్నాయి.

ఇప్పటివరకు విడుదల చేసిన రెండు పాటలను అభిమానులు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. మరోవైపు థర్డ్ సింగిల్ గురించి ఎక్జయిటింగ్‌గా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన అప్‌డేట్ రానుంది. కాగా తొలిసారి తెలుగు ప్రేక్షకులను పలుకరిస్తుండటం. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా తెలుగుతోపాటు- పలు భారతీయ భాషల్లో విడుదల కానుంది. సెప్టెంబర్ 25న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యంలో కొన్ని రోజులుగా వరుస అప్‌డేట్‌లు, పోస్టర్లతో సోషల్ మీడియాలో చిత్రబృందం సందడి చేస్తోంది. తాజాగా తమన్ ఓ మ్యూజికల్ అప్‌డేట్ పంచుకున్నారు. ఇప్పటికే ఈ సినిమా కోసం జపాన్ వాయిద్య పరికరం కోటోను ఉపయోగించి బీజీఎం క్రియేట్ చేసినట్లు- తెలిపిన ఆయన తాజాగా మరో పోస్ట్‌తో ఫ్యాన్స్‌లో జోష్ నింపారు. తమన్ పోస్ట్‌తో హ్యాష్ ట్యాగ్ మరోసారి సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఇది రూపొందుతోంది. ఇందులో పవన్ (శూశ ఔశశా) ఇప్పటివరకూ ఎన్నడూ చూడని పాత్రలో ఓజాస్ గంభీర అనే గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. ఆయన సరసన ప్రియాంకా మోహన్ నటించారు. ఇమ్రాన్ హష్మీ విలన్. శ్రియారెడ్డి, ప్రకాశ్‌రాజ్, అర్జున్‌దాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం దీని పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

## చిత్ర పరిశ్రమలో ఎవరి స్వార్థం వారిదే


# కిష్కింధపురి హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్



ఇండస్ట్రీలో మన అనుకునే వాళ్లు ఉండరని ఎవరి స్వార్థం వారిదని హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అన్నారు. శ్రీనివాస్ ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం 'కిష్కింధపురి' ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఇండస్ట్రీలో స్నేహితులు లేరని తెలిపారు. నేను ఓపెన్‌గా ఉంటాను. మనసులో ఏదో పెట్టుకొని ఇలా మాట్లాడితే, ఆటిట్యూడ్ చూపిస్తే అభిమానులు పెరుగుతారేమోనని ఎప్పుడూ లెక్కలు వేసుకొని మాట్లాడలేదు. 'భైరవం' కంటే ముందు చాలా తక్కువగా మాట్లాడేవాడిని. ఈ మధ్య ఎక్కువగా మాట్లాడుతున్నాను. ఇండస్ట్రీకి వచ్చినప్పటి నుంచి ఒకేలా ఉన్నాను. మనసులో ఏదైనా ఉంటే నిద్రరాదు.. ఏవేవో ఆలోచనలు వస్తుంటాయి. అందుకే ఓపెన్‌గా ఉంటా. నేను ఎవరి విషయంలోనైనా బాధపడితే వాళ్లకు మొహం మీదే చెప్పేస్తానని ఒప్పుకున్నారు. ఇండస్ట్రీలో ఎవరి స్వార్థం వాళ్లకు ఉంటుంది. మన అనే వాళ్లు ఎవరూ ఉండరు. ఇదొక సముద్రం లాంటిది. లోతు ఎంత అనేది దీనిలో దిగిన వాళ్లకు మాత్రమే తెలుస్తుంది. ఇండస్ట్రీలో కూడా ఫ్రెండ్స్ ఉండి ఉండొచ్చు.. కానీ, బయట ఉన్నంత స్వచ్ఛంగా ఇక్కడ ఉండరు. మనతో బాగుంటారు.. మనం పక్కకి వెళ్లగానే మన గురించి మరోలా మాట్లాడతారు. నేనెప్పుడూ ఎవరి గురించి తప్పుగా మాట్లాడను. చిన్నప్పటి నుంచి అంతే. గాసిప్స్ కూడా విననని అన్నారు. ప్రేక్షకులు థియేటర్‌కి రావడం లేదనేది చాలా మంది చెబుతున్న మాట. కానీ, మంచి సినిమా అయితే కచ్చితంగా వస్తారని నేనెప్పుడూ నమ్ముతా. ఓ మంచి కథతోనే మా 'కిష్కింధపురి' తెరకెక్కింది. ఆద్యంతం ఈ చిత్రం థ్రిల్‌ని పంచుతుంది. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి అద్భుతమైన కథని రాసుకుని తెరపైకి తీసుకొచ్చారు. థియేటర్లో ఫోన్ చూసుకునే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా ఈ సినిమా థ్రిల్‌ని పంచుతుంది. సంగీతం, విజువల్ ఎఫెక్ట్స్ ఈ సినిమాకి చాలా ముఖ్యం అన్నారు బెల్లంకొండ సాయిశ్రీనివాస్.

## మల్లెపూలు గొల్లుమన్నవి

# ఎయిర్‌పోర్టులో నటి నవ్యకు లక్ష జరిమాన



మల్లెపూలు తీసుకెళ్లినందుకు.. ఓ నటికి రూ.1.14 లక్షల జరిమానా విధించిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల ఓ ఈవెంట్‌కు హాజరయ్యేందుకు మలయాళ నటి నవ్య నాయర్ ఆస్ట్రేలియా వెళ్లారు. ఆ సమయంలో తన బ్యాగులో నవ్య మల్లెపూలను తీసుకెళ్లారు. మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టులో వాటిని గుర్తించిన సిబ్బంది అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. అక్కడి అధికారులు ఆమెకు రూ.1.14లక్షల జరిమానా వేశారు. ప్రపంచంలోని అత్యంత కఠినమైన బయోసెక్యూరిటీ-చట్టాలు ఉన్న విమానాశ్రయాల్లో ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టు ఒకటి. ప్రయాణికులు పండ్లు, విత్తనాలు, పూలను తీసుకువెళ్లడం అక్కడ నిషిద్ధం. వాటివల్ల ప్రయాణికులకు వివిధ రకాల వ్యాధులు, తెగుళ్లు సులభంగా వ్యాపించే అవకాశం ఉండడంతో ఈ నిబంధన పెట్టారు. నవ్య మెల్‌బోర్న్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం అక్కడి కస్టమ్స్ అధికారులు ఆమె బ్యాగ్‌లో మల్లెపూలును తీసుకువచ్చినందుకు జరిమానా విధించడంతో నటి లక్ష రూపాయలు చెల్లించింది. అనంతరం మెల్‌బోర్న్‌లో జరిగిన ఓనం కార్యక్రమంలో నటి నవ్య తనకు ఎదురైన అనుభవాన్ని చెప్పడంతో ఈ విషయం బయటకు వచ్చింది. తాను తీసుకువచ్చిన పూలు లక్ష రూపాయలు ఖరీదైనవని జరిమానా విధించేవరకు తనకు తెలియదని చమత్కరించింది.



# కమల్, రజనీల మల్టీస్టార్ మూవీ

## కమల్ హాసన్ ఆసక్తికర వివరాలు

కోట్ల మంది సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న మల్టీస్టారర్ అధికారికమైంది. ఇండస్ట్రీలో అగ్ర కథానాయకుల్లో ముందు వరుసలో ఉండే కమల్‌హాసన్, రజనీకాంత్‌లు ఇప్పుడు 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్‌పై కనిపించనున్నారు. వీరిద్దరి కాంబోలో మల్టీస్టారర్ రానుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమాను కమల్‌హాసన్ అధికారికంగా ప్రకటించారు. దీంతో వీరి అభిమానులు సంబరపడుతున్నారు.ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసి రానున్నాం. అది మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని స్పష్టంచేశారు. దీంతో ఈ బిగ్ మల్టీస్టారర్ అధికారికమైంది. అయితే, ఈ ప్రాజెక్ట్ వివరాలు మాత్రం ఆయన పంచుకోలేదు. ఇక వీరిద్దరి మధ్య అభిప్రాయబేధాలు ఉన్నాయంటూ వస్తోన్న వార్తలపై కూడా కమల్ స్పందించారు. 'మా మధ్య ఎలాంటి భేదాలు లేవు. ఇవన్నీ మీరు సృష్టించుకున్నవే. మేం ఎప్పుడూ ఒకరికి ఒకరం పోటీ- అనుకోలేదు. మేమిద్దరం కలిసి నటించేందుకు అవకాశం కోసం ఎదురుచూశాం. ఒకరి సినిమాలు మరొకరం నిర్మించాలని కూడా ప్రయత్నం చేశాం అని కమల్ హాసన్ తెలిపారు.లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వీరిద్దరి మల్టీస్టారర్ రానున్నట్లు- కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. లోకేశ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఓ సినిమాని తెరకెక్కించనున్నారని, రజనీ - కమల్ ఇద్దరూ గ్యాంగ్‌స్టర్లుగానే సందడి చేయనున్నారని కోలీవుడ్‌లో చర్చ జరుగుతోంది. ఇదే నిజమైతే 46 ఏళ్ల తర్వాత రజనీ- కమల్ మళ్లీ కలిసి కెమెరా ముందుకువచ్చినట్టవుతుంది. ఈ ఇద్దరూ కలిసి 5 భాషల్లో 20కి పైగా సినిమాలు చేశారు. అయితే అదంతా 1970వ దశకంలోనే. ఆ తర్వాత ఈ ఇద్దరూ మళ్లీ తెరను పంచుకొనే అవకాశం రాలేదు. ఇన్నేళ్లకు లోకేశ్ రాసిన కథలో వీరు సందడి చేయనున్నట్లు- తెలుస్తోంది.


## తిరుమల కిషోర్ దర్శకత్వంలో రవితేజ చిత్రం

### ఆర్‌టి 76 సినిమాకు అప్పడే ఓటిటి రైట్స్




బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్ లో పెడుతున్నాడు మాస్ మహారాజ. ప్రస్తుతం భాను భోగవరపు దర్శకత్వంలో చేస్తున్న 'మాస్ జాతర' సినిమాకు ఫినిషింగ్ టచ్ ఇస్తున్నాడు. ఈ సినిమా ఈ ఏడాది అక్టోబరు 31న రిలీజ్ కు రెడీ అవుతోంది. మాస్ జాతర సెట్స్ పై ఉండగానే తన నెక్స్ట్ సినిమా కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రవితేజ ఇప్పుడు ఆ సినిమా షూటింగ్ కు రెడీ అవుతున్నాడు. నేనుశైలజా, చిత్రలహరి వంటి సూపర్ హిట్ సినిమాలను డైరెక్ట్ చేసిన కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. రవితేజ కెరీర్ లో 76వ సినిమాగా వస్తున్న ఈ సినిమాలో రవితేజ ÷-టస్టైల్ కామెడీ, కిషోర్ టేకింగ్ లో ఉండే ఎమోషన్స్ తో కలగలిపి పర్ఫెక్ట్ యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ సినిమాగా రాబోతోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా డిజిటల్ రైట్స్ డీల్ క్లోజ్ అయింది. ప్రముఖ ఓటీటీ- నిర్మాణ సంస్థ జీ5 రవితేజ - కిషోర్ తిరుమల సినిమా ఓటీటీ- రైట్స్ తో పాటు- శాటిలైట్ రైట్స్ ను కూడా కొనుగోలు చేసింది. ఇంకా -టైటిల్ కూడా అధికారకంగా ప్రకటించని సినిమా ఓటీటీ- రైట్స్ అమ్ముడయ్యాయి అంటే జాక్ పాట్ అనే చెప్పాలి. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమా అక్టోబర్ నెలాఖరుకు మొత్తం వర్క్ కానుంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా రిలీజ్ కానున్నఈ సినిమాలో ఆషిక రంగనాథ్ హీరోయిన్ గా నటిస్తున్నఈ సినిమాను అత్యంత భారీ బడ్జెట్ తో ÷ూరు సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నారు.

## శర్వా రయ్ రయ్



కథానాయకుడు శర్వానంద్ నెలల వ్యవధిలో వరుస చిత్రాలతో బాక్సాఫీస్ బరిలో సందడి చేయనున్నారు. ప్రస్తుతం ఆయన చేస్తున్న సినిమాల్లో 'నారీ నారీ నడుమ మురారి'తో పాటు యూవీ క్రియేషన్స్‌లో అభిలాశ్ రెడ్డి కంకర తెరకెక్కిస్తున్న చిత్రం ముగింపు దశలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ రెండూ ఒకదాని తర్వాత మరొకటి డిసెంబరు, జనవరి నెలల్లో థియేటర్లలోకి రానున్నాయని సమాచారం. శర్వా ప్రస్తుతం యూవీ సంస్థ నిర్మిస్తున్న సినిమాని పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఇదిప్పుడు హైదరాబాద్‌లో చిత్రీకరణ చేసుకుంటోంది. బైక్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ చిత్రానికి 'రేసర్' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. నెలాఖరు నాటికి ఈ సినిమాని పూర్తి చేసి.. డిసెంబరులో దీన్ని తెరపైకి తీసుకొచ్చేందుకు చిత్ర వర్గాలు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. ఇక రామ్ అబ్బరాజు తెరకెక్కిస్తున్న 'నారీ నారీ నడుమ మురారి' మరో 15 రోజుల చిత్రీకరణ మిగిలి ఉండగా.. దాన్ని త్వరలో పూర్తి చేసి జనవరిలో బరిలో నిలపనున్నట్లు తెలుస్తోంది.

## సోషల్ మీడియాలో.. నటి రంగ సుధ

# వీడియోలు వైరల్.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



సోషల్ మీడియాలో ఆకతాయిల అల్లరి రోజురోజుకు ఎక్కువైపోతోంది. ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో హీరోయిన్స్‌పై రెచ్చిపోతున్నారు. ఈ క్రమంలో కొంతమంది వ్యక్తులు తనను టార్గెట్ చేస్తున్నారంటూ నటి రంగ సుధ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎలాపడితే అలా అసభ్యకర పోస్ట్‌లు పెడుతున్నారంటూ తన కంప్లైంట్‌లో వివరించింది. అలాగే, కొన్ని ట్విట్టర్ పేజీలతో పాటు రాధాకృష్ణ అనే వ్యక్తిపై ఫిర్యాదు చేసింది.రాధాకృష్ణ అనే వ్యక్తి తనపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు షేర్ చేస్తున్నాడని ఆమె ఫిర్యాదులో వెల్లడించింది. తాము కలసి ఉన్న సమయంలో తీసిన కొన్ని ప్రైవేట్ వీడియోలు, ఫొటోలు బయట పెడతానని గతంలోనే రాధాకృష్ణ తనను బెదిరించాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది ఈ క్రమంలో పంజాగుట్ట పోలీసులు కేస్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు షేర్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అయితే, గతంలో రాధాకృష్ణతో నటి రంగ సుధ రిలేషన్‌లో ఉన్నట్లు సమాచారం.నటి రంగసుధ మలయాళంలో 'తెరీ మెరీ' మూవీతో ఎంట్రీ ఇవ్వనుంది. ఈ సినిమాలో దసరా, దేవర సినిమాల్లో విలన్ గా నటించిన 'షైన్ టామ్ చాకో' హీరోగా నటిస్తున్నాడు. త్వరలో రిలీజ్ కానుంది.అయితే, నటి రంగసుధ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా నెటిజన్లకు బాగా పరిచయం. ఈ బ్యూటీకి ఇంస్టాగ్రామ్‌లో 914K పైగా ఫాలోవర్స్ ఉన్నారు. ఈ క్రమంలో ఎప్పటికప్పుడు రంగసుధ తన కొత్త ఫోటో షూట్స్‌తో, వీడియోలతో సోషల్ మీడియాను షేక్ చేసే పనిలో ఉంటుంది.